

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 300 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 27, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# నిరుద్యోగులపై.. నిప్పురాజేస్తున్నారు !

నిరుద్యోగుల ఆశయాలను నీరుగారుస్తున్నారు

నిరుద్యోగుల ఆశలను ఆడియాషలు చేస్తున్నారు

నిరుద్యోగుల జీవితాలను నిండ ముంచుతున్నది ఎవరు

జడ్జీలు మారితే జడ్జిమెంట్ మారుతుందా !

గ్రూప్ వన్ ఫలితాలలో పారదర్శకతకు చోటెక్కడ

ప్రభుత్వ పంతం నెగ్గించుకొనుటలో అభ్యర్థుల ఆత్మగౌరవాలను తాకట్టు పెడుతున్నారు

మోసం చేయనప్పుడు ఆధారాలు వెబ్సైట్లో పెట్టడానికి భయమెందుకు

గ్రూప్ వన్ ఫలితాలపై అసెంబ్లీలో చర్చకు ప్రభుత్వం అంగీకారమా

563 పోస్టులలో 172 పోస్టులు ఓసీలు దొబ్బుకెళ్లారు

జీవో నెంబర్ 29 బహుజనుల జీవితాలను చిదిమేస్తుంది : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

అన్యాయాలను సులువుగా జయించాలంటే రహస్య సమావేశాలతో గట్టెక్కవచ్చునని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాల ఆత్మగౌరవాలను కాపాడుకోవడం కోసం నాడు నేడు ఎప్పుడు విద్యార్థి నాయకులే పోరాటాలు చేస్తుండడం చరిత్ర లాంటిదన్నారు.త్యాగాల పేరు మీద రాజకీయ పునాదులు వేసుకున్న రాజకీయ పాలకులు నిరుద్యోగులను కాపాడుతామంటూ ప్రమాణాలు చేసి 2023 డిసెంబర్ 3న అమరవీరుల ఆత్మబలిదానాల సాక్షిగా ప్రస్తుత ప్రభుత్వం చేసిన ప్రమాణాలను తెలంగాణ నిరుద్యోగ యువతతో పాటు గ్రూప్ వన్ ఆశావాహక అభ్యర్థులు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు.ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ పాలనను మొదలుపెట్టిన తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు రక్షణగా విద్యార్థుల త్యాగాలకు 'విలువను ఇచ్చే విధంగా కొనసాగుతుందని భావించిన తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువత ఉన్న పాటుగా కన్నీటి పర్యంతం అవ్వడానికి కారకులు ఎవరు అంటూ నిలదీస్తున్నారన్నారు.జీవో నెంబర్ 29ని తీసుకొచ్చి గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించిన ప్రభుత్వం గత ప్రభుత్వంలో కొనసాగిన జీవోను రద్దుపరిచి ప్రస్తుతం విడుదల చేసిన ఫలితాలలో 563 పోస్టులలో ఒక్క ఓసి సామాజిక వర్గానికే 172 పోస్టులు కేటాయించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఉస్మానియా, కాకతీయలాంటి విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్ర బిందువులను నిర్మిస్తేనే ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులకు అధికారాలు అనుభవిస్తున్నాయన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయింది విద్యార్థులు అయినప్పటికీ ప్రాణత్యాగాలు చేసుకున్న కుటుంబాలకు పైపిచ్చు లాభం జరిగినట్టు తెలంగాణ

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## జర్నలిస్టుల సమస్యలపై సీఎంతో చర్చిస్తా.. : మంత్రి శ్రీధర్ బాబు

హైద్రాబాద్ (కందుకూరు) జై భీమ్ న్యూస్

జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల ఫ్లాట్ల సమస్య సుప్రీంకోర్టు తీర్పుతో ఆగిపోయిందని, కానీ దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని స్పష్టం చేశారు. భూభారతి ద్వారా అవకాశం ఉంటే సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. అలాగే హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, త్వరలోనే నిర్ణయం..

- మిగతా 2లో..



## బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం ఆదివారం

భారీ వర్షాల కారణంగా వాయిదా పడిన నేటి కార్యక్రమం

జై భీమ్ న్యూస్ హైదరాబాద్



నగరంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా నేడు జరగాల్సిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది. ఈ నెల 28 వ తేదీన ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొననున్న మహిళలు, ప్రజలు వర్షం వల్ల ఇబ్బందులు పడకూడదని నేటి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసిందని తెలిపారు. ఈనెల 28 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ కుంటను ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

HYDRAA

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

అప్రమత్తం అయిన ప్రభుత్వం అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్

వివరాలు 2లో

## తెలంగాణ కొత్త డీజీపీగా బి.శివధర్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి కొత్త అధిపతి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సీనియర్ ఐపీఎస్ అధికారి బి. శివధర్ రెడ్డిని రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డీజీపీ)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమంలో శివధర్ రెడ్డికి నియామక ఉత్తర్వులను అందజేశారు. నియామక ఉత్తర్వులను స్వీకరించిన శివధర్ రెడ్డి త్వరలోనే అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. శివధర్ రెడ్డి సుదీర్ఘకాలం పాటు రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ పలు ముఖ్యమైన పదవుల్లో సేవలందించారు. తన వృత్తి జీవితంలో నేర పరిశోధన, ఇంటెలిజెన్స్, భద్రతా విభాగాల్లో విశేష అనుభవాన్ని

- మిగతా 2లో..



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# నిరుద్యోగులపై నిప్పురాజేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

చరిత్రలో ఎక్కడా లేదన్నారు. పైగా సాధించుకున్న తెలంగాణలో విద్యార్థుల హక్కులకు పై స్థాయిలో లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వాలు లక్షల మంది విద్యార్థుల జీవితాలను అణిచివేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాలు చేసిన విద్యార్థులు నేటికీ ఉద్యమకర్తలు గానే ఉంటున్నారు తప్ప అధికార పదవులలో గాని ఉన్నత ఉద్యోగాలలో గాని స్థానాలు పొందుకున్న చరిత్రలు ఎక్కడా లేవన్నారు పైగా ఉద్యమకారులందరిని బూచిగా చిత్రీకరించే కుట్రలకు ప్రభుత్వాలు ఎగబడుతుండడం చూడడానికే విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ పరీక్షల ఫలితాల వివాదం నాడు నేడు విద్యార్థులపై విస్ఫోటనంతో కూడిన ఆదిపత్యాన్ని కొనసాగిస్తుందన్నారు. కిందిస్థాయి కోర్టు తీర్పును పై స్థాయి కోర్టు శాసించడం చూస్తుంటే జడ్జీలు మారినంత మాత్రాన జడ్జిమెంట్ మారుతుందా అనే అనుమానాలు రాష్ట్రమంతా ఏర్పడుతున్నాయన్నారు. న్యాయస్థానాలంటే ప్రజలకు నిరుద్యోగులకు మేధావులకు ఎంతో గౌరవం ఉంటుందని అలాంటి న్యాయస్థానాలను సైతం ప్రభావితం చేస్తున్నట్లుగా రాజకీయ పరిణామాలు మారిపోతుండడం గ్రూప్ వన్ ఆశావాహక అభ్యర్థులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. నిరుద్యోగుల మనోభావాలను పూర్తిగా దెబ్బ తీసే విధంగా రాజకీయ ప్రభుత్వం పావులు కదుపుతుండడం తెలంగాణ సమాజం విద్యార్థి సమాజం మేధావి సమాజం కనిపెట్టలేకపోతుందని, పసిగట్టలేకపోతుందని అనుకోవడం పచ్చి మూర?త్వం అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా జనాభా లెక్కల ఆధారంగా ఉద్యోగాల శాతాన్ని పెంచాల్సిన ప్రభుత్వం దేశమంతా ఓట్ చోరీ జరుగుతుందని ఎలాగైతే ప్రచారం చేస్తున్నారో తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ ఫలితాలలో మెజారిటీ ఉద్యోగాలు ఓసీలు లాక్కోవడాన్ని సూక్ష్మంగా గమనిస్తుంటే జాబ్ చోరీ జరుగుతుందని స్పష్టంగా వెల్లడైపోతుందన్నారు. ఎంతటి కుట్రపూరితమైన పన్నాగాలు పన్నైనా అక్రమ మార్గంలోనైనా సరే ప్రభుత్వ ఆధిపత్యాన్ని కొనసాగించాలని ప్రభుత్వం పడుతున్న తాపత్రయాన్ని నిరుద్యోగులు తిప్పి కొట్టే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. అధికార ఆధిపత్యంతో అణిచివేతను ప్రదర్శించే విధంగా ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా గ్రూప్ 1ఫలితాలు విడుదలైన మరుసటి రోజే సోషల్ మీడియాపై కుట్రపూరితమైన ఆంక్షలు విధిస్తూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ఆర్డర్స్ ను ప్రవేశపెట్టడం వింతగా ఉందన్నారు. వీటన్నిటికీ ప్రధానమూలం టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం అభ్యర్థులకు సంబంధించిన ఆధారాలను టీజీపీఎస్సీ వెబ్సైట్లో పొందుపరిస్తే ఏ గొడవలు ఉండవు కదా అంటూ తెలంగాణ సమాజం ప్రశ్నిస్తుందన్నారు. అభ్యర్థుల ఆధారాలను ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లో పెట్టాలని డిమాండ్లు పెరుగుతుండగా అనుమానాలు ఉంటే ఆర్టిఐ పెట్టుకోండి అంటూ అధికారులు సూచిస్తుండడం వింతగా ఉందన్నారు. నిరుద్యోగ విద్యార్థుల శక్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి, ఎదిరించడానికి, న్యాయస్థానాలలో గెలుపొందడానికి ఏమాత్రం సరిపోవడంలేదని సూచిస్తూ విద్యార్థులకు అండగా నిలవడానికి కనీసం ప్రతిపక్షాలు కూడా ఏమాత్రం సహకరిస్తుండలేకపోవడం ప్రభుత్వ ఆధిపత్యానికి హద్దులు లేకుండా పోతున్నాయన్నారు. రాజకీయ వ్యాపారాలతో మునిగి తేలుతున్న రాజకీయ నేతలు విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. గ్రూప్ 1 పరీక్షల ఫలితాలకు పారదర్శకత చోటెక్కడుందో అధికారుల మౌనమే తెలియజేస్తుందన్నారు. కులం ఆదికృత మెరిట్ ఆదిత్యతను మార్చినట్లుగా ఉందని తెలుపుతూ బహుజనుల రిజర్వేషన్లను పూర్తిగా అణిచివేశారన్నారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ ముందు కేటాయించిన కేటగిరి పోస్టుల సంఖ్యలకు ఫలితాలు ఏర్పడ్డాక కేటగిరి లెక్కల ఆధారంగా చూపిస్తున్న పోస్టుల సంఖ్యకు చాలా వ్యత్యాసం కనిపిస్తుందని వెల్లడించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ఒకే ఒక హామీ ఇచ్చిన ప్రభుత్వాన్ని ఉస్మానియా కేయూ విద్యార్థులు రాష్ట్రమంతా గడపగడపకు తిరిగి ప్రచారం చేసి గెలిపించుకున్న పుణ్యానికి ప్రస్తుతం తగిన శాస్తి జరుగుతుందన్నారు. అమరవీరుల త్యాగాలకు పూర్తిగా తూట్లు పొడుస్తున్నారన్నారు. విద్యార్థి మేధావుల జీవితాలతో చెలగాటాలాడుతూ చిత్రహింసలు పెడుతున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. గతంలో నిర్వహించబడిన గ్రూప్ 1 పరీక్ష విధానం సరిగా జరగలేదనే నెపంతో పూర్తిగా రద్దుపరిచినప్పుడు ప్రస్తుతం నిర్వహించిన పరీక్షతోపాటు పేపర్ల దిద్దుబాటు పేపర్ వైస్ ప్రశ్నపత్రాల కీనోట్స్ వాటికి అనుగుణంగా జవాబులకు సంబంధించిన అభ్యర్థుల జవాబు పత్రాలకు కేటాయించిన మార్కులను ఎందుకు అదిమి పడుతున్నారని నిలదీశారు. ప్రస్తుతం విడుదల చేసిన ఫలితాలలో అభ్యర్థుల అనుమానాలకు వ్యతిరేకంగా ఉన్న నిజాయితీ ఏమిటో ప్రభుత్వం బయట పెట్టకుండా దేనికి మానం ప్రదర్శిస్తుందో తెలుపాలని డిమాండ్ చేశారు. దీన్ని బట్టి చూస్తే గ్రూప్ 1 పరీక్షలకు హాజరైన 19 వేలపైచిలుకు అభ్యర్థులు నారాజులో ఉన్నారని వాటన్నిటికీ టీజీపిఎస్సీ విడుదల చేసిన ఫలితాలే కారణమన్నారు. గ్రూప్ 1 ఆశవాహక అభ్యర్థులను మోసగిస్తున్న ప్రభుత్వం అడపా తడప నిజాయితీని ప్రదర్శించి తదుపరి జరిగిన సర్వ మోసాలను కనుమరుగు చేస్తున్నారని విద్యార్థి సమాజం గుర్రుగా ఉన్నారన్నారు. అసలు కైతే గ్రూప్ 1నిర్వహించింది ఎవరికోసమో ప్రభుత్వానికే క్లారిటీ లేదన్నారు దీన్ని బట్టి చూస్తే మేధావుల కోసం నిర్వహించారా పైరవీల కోసం నిర్వహించారా వెలువడ్డ ఫలితాలను బట్టి ఇటు తెలంగాణ ప్రభుత్వం అటు విద్యార్థి సమాజం బేరీజు వేసుకోవాలన్నారు. ఒకవేళ పైరవీల కోసం నిర్వహించబడలేదని ప్రభుత్వం, టీజీపీఎస్సీ బలంగా విశ్వసించినట్లయితే ఆధారాలను గోప్యంగా ఉంచకుండా పబ్లిక్ డొమైన్ లో పొందుపరిచి నిజాయితీ జరిగిందని నిరూపించుకోవాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఆత్మగౌరవ పోరాటం అణిచివేయబడుతుందని విద్యార్థి ఉద్యమకారులను పోలీసులచే అణిచివేయిస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులపై అక్రమమైన కేసులు పెట్టిస్తూ దాడులు చేయిస్తూ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నట్లుగా కేవలం పోరాటాలు చేస్తున్న విద్యార్థులను మాత్రమే టార్గెట్ చేసుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లుగా ఉందన్నారు. అన్ని విషయాలను అసెంబ్లీలో చర్చించాలన్న ప్రభుత్వం గ్రూపు 1 అనుమానాలపై నివృత్తి పరచడానికి అసెంబ్లీలో చర్చకు ఎందుకు ఆహ్వానించడం లేదో యావత్ తెలంగాణ సమాజానికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ యంత్రాంగాలు పేద విద్యార్థులపై అజమాయిషిని చెలాయిస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం న్యాయస్థానాలు అనే బలమైన ఆయుధాలను ఉపయోగిస్తుండడం యావత్ తెలంగాణ సమాజంతో పాటు దేశ ప్రజలు గమనిస్తున్నారన్నది మర్చిపోవద్దన్నారు. అసలు కైతే కోర్టు కేసులు లేకుండా ఏ ఉద్యోగాలను సున్నితంగా కేటాయించారో ప్రభుత్వం అంతర్మదనంలో పరీక్షించుకోవాలన్నారు. విద్యార్థులు తలుసుకొని తెలంగాణ రాష్ట్రాన్నే ప్రాణత్యాగాలతో తెచ్చుకున్నారని సంగతిని మర్చిపోవద్దని గుర్తుకు చేశారు. అదేవిధంగా విద్యార్థి ఉద్యమకారులు తలుచుకుంటే ప్రభుత్వాలను కులదోయడం పెద్ద కష్టం కాదని విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వాలకు ఆ స్థితిగతులు రాక తప్పదన్నారు. ఎంతటి మొండితనాన్నైనా ప్రదర్శించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుకుంటామని అలాంటి నెరవేర్పులో భాగంగా నిజాయితీ నిష్పక్షపాతం కలిగిన విద్యార్థి ఉద్యమకారుల ఉద్యమాలను ప్రతిపక్షాల వైపు నెట్టివేస్తూ ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరంగా పరిగణించే కోణంలో ప్రభుత్వ పాలనలు కొనసాగుతుండడం రాష్ట్ర రాజకీయాలకు మచ్చుతునకల మారిపోయి నీతిమాలిన రాజకీయాలకు జీవం పోస్తున్నారన్నారు. ఈరోజు కాకపోయినా ఏదో ఒక రోజు గ్రూప్ 1 ఫలితాలలో జరిగిన అవకతవకలు గుట్టురట్టుగాక తప్పదని అప్పుడు ఎవరి మనోభావాలు దెబ్బతింటాయో చూద్దామని సవాల్ విసిరారు. విద్యార్థుల ఓపికను నిరుద్యోగుల ఓపికను మేధావుల ఓపికను పరీక్షించడం అనిచివేయడం ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని హితవుపలికారు.

# రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

**అప్రమత్తం అయిన ప్రభుత్వం**
**అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్**

**హైదరాబాద్, సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో - టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

# భారత్, అమెరికా వాణిజ్య చర్చలు


**పరస్పర విశ్వాసంతో అడుగులు**
**పీయూష్ గోయల్ నేతృత్వంలో బృందం వెల్లడి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్):**

భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు- తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నా యని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు- పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు- వాణిజ్య శాఖ వెల్లడించింది. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

# తెలంగాణ కొత్త డీజీపీగా బి.శివధర్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IPS – Sri B.Shivadhar Reddy, IPS (RR:1994) -Transfer and Posting - Notified.

GENERAL ADMINISTRATION (SPL.B) DEPARTMENT

G.O.Rt.No.1339 Dated:26.09.2025
Read:-

G.O.Rt.No.1338, General Administration (Spl.B) Department, Dated:26.09.2025.

****

ORDER:-

The following transfer and posting of IPS officer is notified:-

"Sri B.Shivadhar Reddy, IPS (RR:1994), Director General of Police, Intelligence, Telangana, Hyderabad is transferred and posted as Director General of Police (Coordination), Telangana, Hyderabad vice Dr. Jitender, IPS retiring from service on attaining the age of superannuation. The Member of Service is also placed in full additional charge of the post of Director General of Police (HoPF), Telangana, Hyderabad, until further orders".

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Member of Service concerned
(through the Director General of Police, Telangana, Hyderabad).
The Director General of Police (HoPF), Telangana, Hyderabad.
The Spl. Chief Secretary to Government, Home Department.
The Pay and Accounts Officer, Hyderabad.
The Prl.Secretary to Governer, Raj Bhavan, Hyderabad.
Copy to: -
The Secretary to Government of India, Ministry of Home Affairs, North Block, New Delhi – 110 001
The Principal Accountant General (A&E), Telangana, Hyderabad
The PS to Principal Secretary to CM.
The PS to CS/PS to Secy (GAD)/PA to Addl. Secy (AIS).
The General Administration (Spl.A/Spl-C/Spl-D/ACCOM-B/AR&T) Dept.
SF/SCs
//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

సంపాదించారు. రాష్ట్రానికి సమగ్ర శాంతి భద్రతలను అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శివధర్ రెడ్డి ఒక క్రమశిక్షణ కలిగిన సీనియర్ అధికారి. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, చట్టవ్యవస్థ బలోపేతం దిశగా ఆయన అనుభవం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు.

**కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి...**

సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజలకు మరింత సులభంగా అందే పోలీస్ వ్యవస్థ ఏర్పాటు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో కృషి.. కొత్త డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న శివధర్ రెడ్డి తన ముందున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తారనే ఆశాభావం వ్యక్తం అవుతోంది.

# జర్నలిస్టుల సమస్యలపై సీఎంతో చర్చిస్తా.. మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామని తెలిపారు. అవసరం లేని వాగ్దానాలు మేము చేయము. జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని మంత్రి అన్నారు.

**జర్నలిస్టులు ఉద్యమకారులే - ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

సభలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులను కూడా ఉద్యమకారులుగా గుర్తించాలని, వారికి ఉద్యమకారుల కోటాలో ప్లాట్లు కేటాయించాలని సూచించారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు చమత్కరిస్తూ "ఆ నిర్ణయం మీరు 2014లో తీసుంటే బాగుండేది కదా" అని స్పందించగా, సభలో నవ్వులు వెల్లువెత్తాయి.

**జర్నలిస్టులకు అండగా ఉంటాం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో కీలక భూమిక పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వ అండ తప్పనిసరిగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యా రంగంలో జర్నలిస్టుల పిల్లలకు సాయం అందించేలా చూడాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కేవల్ఆర్.. నా పరిధిలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ నా ఖర్చుతో చేయించాను. సిపిఎం నేత పగడాల యాదయ్య.. జర్నలిస్టులపై దాడులను అరికట్టే ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఎన్నికలు..

జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నూతన అధ్యక్షుడిగా శేరీబాయి గణేష్, ప్రధాన కార్యదర్శిగా సైదులు ఎన్నికయ్యారు.

అలాగే జిల్లా సలహాదారుగా లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా భవాని వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులుగా వహీద్, సహాయ కార్యదర్శిగా మన్సూర్ అలీ ఖాన్ ఎంపికయ్యారు. అనంతరం సభలో... మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మధ్య జరిగిన సరదా చమత్కారాలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒకరిపై ఒకరు చమత్కరిస్తూ, సరదాగా మాటల తూటాలు వదిలుకోవడంతో సభలో హాస్యం చిమ్మింది.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తులు

**అర్ధరాత్రి వరకు దర్శన సౌకర్యం**

**విజయవాడ, సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్):**

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 5వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు 90 వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. రద్దీ కొనసాగడంతో పాటు వేలాదిమంది క్యూలన్‌లో వేచి ఉండడంతో అర్ధరాత్రి 12.30 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతిచ్చామని చెప్పారు. అనుకున్నదానికంటే అధికంగా రద్దీ ఉందని, భక్తులు సంతోషంగా క్యూ లైన్లలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. వీఐపీలు వచ్చే క్రమంలో సామాన్య భక్తులు కొంత ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని ఈవో వ్యాఖ్యానించారు. వీఐపీలకు కేటాయించిన సమయంలో వారిని ఆలయ సిబ్బంది తీసుకెళ్లి దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు. సమయం దాటాక వచ్చే వీఐపీలు బంగారు వాకిలి నుంచే దర్శనం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న సమస్యలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇవాళ ఆర్జితసేవలు, ప్రసాదాలు, ఇతర సేవల ద్వారా రూ.28,21,637లు ఆదాయం వచ్చిందని వివరించారు.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

**ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్**

**హైదరాబాద్, సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్):**

నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

# స్ఫూర్తిదాయకం చాకలి అయిలమ్మ జీవితం"





## కే.యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

విశ్వవిద్యాలయ బి.సి.సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ అధ్యక్షతన ఆడిటోరియం ప్రాంగణంలోని సెల్ కార్యాలయంలో నిర్వహించిన "వీరనారి చాకలి అయిలమ్మ జయంతి" కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చాకలి అయిలమ్మ దౌర్జన్యం, వివక్షకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి అని, ప్రతి కుల పరిస్థితులలో ధైర్యం అవసరమని, సమాజ పురోగతికి అది ఎంతో అవసరమైనది అని వైస్ ఛాన్సలర్ అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ఆమె వెట్టికి వ్యతిరేకంగా గళం ఎత్తిన గొప్ప వనితగా పేర్కొన్నారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి అని, విద్యార్థులు దీని ద్వారా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ చిర్రా రాజు, అకుట్ అద్యక్షులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, డాక్టర్ కే. అయిలయ్య సహా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి

జై భీమ్ న్యూస్ వరంగల్





భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పాలకుర్తి తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత "చాకలి ఐలమ్మ జయంతి" సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## రేపు కే.యూ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

స్వాతంత్ర సమరయోధుడు " కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి" కార్యక్రమాన్ని సెప్టెంబర్ 27 వ తేదీ ఉదయం 10:00 గంటలకు ఆడిటోరియం ప్రాంగణంలోని బి.సి. సెల్ కార్యాలయంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్క్యులర్ ద్వారా కోరారు. అదే విధంగా విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ కూడా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి





జై భీమ్ న్యూస్ హన్మకొండ

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా మాచిదేవ ట్రస్ట్ భవనంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎం.పీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, బీ.సీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కళ్యాణి కి కే.యూ పలు ఉద్యోగ సంఘాల ఘన సన్మానం



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న దండ పంతుల కళ్యాణికి కాకతీయ విశ్వవిద్యాలయం నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం సన్మానించారు. ఈనెల పదవి విరమణ పొందుతున్న కళ్యాణికి ఉద్యోగ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. అనంతరం ఎన్జీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బూర నవీన్ కుమార్ , వల్లాల తిరుపతి మాట్లాడుతూ దూరవిద్య కేంద్రం స్థాపించినప్పటి నుండి నేటి వరకు అలుపెరుగని సేవలు చేసి సంస్థ మనుగడకు పాటుపడినరని గతంలో పనిచేసిన సేవలను గుర్తుచేస్తూ ఉద్యోగులు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడుతున్నంత ఫలితం ఉద్యోగులకు అందడం లేదని నేటికీ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారికి రావలసినటువంటి రెమినేషన్లు సరిగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగవ తరగతి ఉద్యోగులు తిరుమల్ సింగ్, వలి పాషా మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించకుండా తాత్సర్యం చేస్తున్నారని అన్నారు. కళ్యాణి మాట్లాడుతూ తన తోటి ఉద్యోగులతో పంచుకున్న జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచి పోలేను అని అన్నారు. దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడికి శారీరకంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని పై అధికారులు సమాన పనికి సమాన వేతనం అందించేలా కృషి చేయాలని ఉద్యోగుల భవిష్యత్తు గురించి ఆలోచించి ఉద్యోగులకు రావలసినటువంటి రెమినేషన్లను తక్షణమే వర్తింప చేయాలని ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు సతీష్, దామోదర్, ప్రభాకర్, యూనస్, ఆకునూరి సుదయ్య,, గౌస్ పాషా, స్వరూప, సంగీత, వైశాలిని రెడ్డి, నర్మద, సల్మా, రాము, కొమరమ్మ,, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ ఆధ్వర్యంలో తేదీ 27/09/2025 రోజున సాయంత్రం 05:00 గంటలకు జరిగే "బతుకమ్మ పండుగ వేడుకల"కు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా గౌరవ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐ.ఏ.ఎస్ ని ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగినది. ఇట్టి వేడుకలకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ని,డి.ఆర్.ఓ, వై వి. గణేష్ ను ఆహ్వానించడం జరిగినది.కార్యక్రమానికి జిల్లా అధికారులు కూడా హాజరు కావలసిందిగా కోరనైనది. జిల్లాలోని అన్ని కార్యాలయాల్లోని మహిళా ఉద్యోగినులు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ చైర్మన్ ఆకుల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేత లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు పృథ్వి, వేణుగోపాల్, అనురాధ, రజిత, ఫాతిమా, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## కే.యూ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు ఎం.రమకు డాక్టరేట్

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్



కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు రమ.ఎం కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ రమ ఎం. "స్టడీస్ ఆన్ న్యూరో ప్రోటేక్టివ్ ఎఫ్ఫెక్ట్ అఫ్ సం ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్ ఏనిమల్ మోడల్స్ (స్టడీస్ ఆన్ న్యూరో ప్రొటెక్టివ్ ఎఫెక్ట్ అఫ్ సం ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్ అనిమల్ మోడల్స్)" అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య వై. నరసింహారెడ్డి పర్యవేక్షణలో పూర్తీ చేసారు, హనంకొండ కు చెందినా డాక్టర్ రమ ఎం. ప్రస్తుతం హనంకొండ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రమ ఎం.ను అబినందించారు.

## బి.ఆర్.ఎస్.వి ఆధ్వర్యంలో ఘనంగా చాకలి అయిలమ్మ 130వ జయంతి వేడుకలు




జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

ఈరోజు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద తెలంగాణ రజక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి బీ.సీ జాక్ చైర్మన్ తీరుణహరి శేషు, తెలంగాణ రజక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్ , బీ.సీ ఫౌండర్ అధ్యక్షులు, హసన్పర్తి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బండి రజని కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి అనంతరం మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనలోనే తెలంగాణ ఉద్యమం ముందుకు వెళ్లిందని ఐలమ్మ నేటి సమాజానికి దిక్సూచి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ తల్లిగా చిట్యాల ఐలమ్మ గారిని గుర్తించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కే.యూ వేదికగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి ఫౌండర్ అధ్యక్షులు ఎర్ర బజ్జు రమేష్, తెలుగు ఆధ్యాపకులు మామిడి లింగన్న, బి.ఆర్.ఎస్.వీ కే.యూ ఇంచార్జ్ కొరపల్లి రాజేష్, డా,, పాలమాకుల కొమురయ్య, జెట్టి రాజేందర్, పోలపల్లి రామ్మూర్తి రాష్ట్ర బీసీ నాయకులు శ్యామ్ యాదవ్ పోచంపల్లి రఘుపతి చాగంటి రమేష్, బిజిగిరి.శ్రావణ్, పైనాల స్వామి, గొల్లపల్లి నాగరాజు, పవన్ రమేష్ ,సతీష్ ,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి రాధిక నియామకం

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ "యూత్ వెల్ఫేర్ ఆఫీసర్" గా బయో టెక్నాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ టి. రాధిక ను ఒక సంవత్సర కాలానికి నియమిస్తు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ రాధిక గతంలో వసతి గృహ సంయుక్త సంచాలకులు గా, పని చేసారు ప్రస్తుతం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గా ఉన్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాధిక ను అభినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మహిళలు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి





### డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య
### కొండపర్తి పీఎస్సీలో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక శిబిరం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. శుక్రవారం కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. గైనకాలజిస్ట్ అందిస్తున్న సేవలను పరిశీలించి, అక్కడికి వచ్చిన మహిళలతో వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ %-% ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తమ పరిధిలోని షెడ్యూల్ ప్రకారం మహిళలను ఈ క్యాంపులకు తీసుకురావాలని ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్యను గుర్తించి వారికి తగిన మందులు అందించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారిని ప్రభుత్వ వైద్యసేవల వైపు మళ్ళించాలని స్పష్టం చేశారు. తరువాత ఆయన స్టోర్లు, ప్రసవ గది (లేబర్ రూమ్)ను పరిశీలించి, కొండపర్తి పీఎస్సీలో సాధారణ ప్రసవాలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ %ూ%. లీనా, వైద్యాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కోకియా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, హెచ్ఈఓ రవీందర్, సూపర్వైజర్ జ్యోతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్







### బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి
### సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి
### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు,అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి రెవిన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాలను తనిఖీ చేసారు. నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సి.హెచ్ అవంతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం క్రిష్ణ కళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనం

**వరంగల్ జై భీమ్ న్యూస్**



చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజు ఉదయం 4 గంటలకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వహించి అమ్మవారిని లలితా మహా త్రిపురసుందరిగా ఆంగీకార ప్రార్థన అనంతరం రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించారు. అనంతరం స్కందమాతా క్రమం, దుర్మహా క్రమంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం పల్లకి సేవ, సాయంత్రం శేషవాహన సేవలిలు విశేషంగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులకు సమస్త భోగాలు, శేషవాహన సేవలో పాల్గొన్న వారికి యోగసిద్ధి లభిస్తాయి అని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు వివరించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఐశ్వర్య సాధన తాత్కాలికమని, ముక్తి మాత్రమే శాశ్వతమని శాస్త్రోక్త వివరణలో తెలియజేశారు. రాజరాజేశ్వరీగా అమ్మవారిని అలంకరించడం, మంత్రదీక్షలు పొందిన వారికి పునర్జన్మ ఉండదని వివరించారు. లలితా పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని శ్రీ లలితా మహాయాగంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, సభ్యులు మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ఈఓ రామల సునీత ఘన స్వాగతం పలికారు. అలాగే మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి-వాణి దేవి, కరణం ఫణి ప్రసాద్-కాంచన, కామిశెట్టి ప్రకాష్-స్వాతి, మర్రి ఐలయ్య-దయ తదితరులు హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

## భద్రకాళి దేవాలయంలో నాగుపాము కలకలం

### భక్తుల్లో ఆందోళన సిబ్బంది చాకచక్యంతో ప్రమాదం తప్పింది



**వరంగల్ జై భీమ్ న్యూస్**

భద్రకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఉదయం అచానకంగా నాగుపాము ప్రత్యక్షమవడంతో కొద్ది సేపు భక్తుల్లో కలకలం నెలకొంది. దర్శనార్థులు క్యూ లైన్లో ఉన్న సమయంలో పాము గుడి ప్రాంగణంలోకి వచ్చి గణపతి గుడి వైపు చేరింది. ఈ దృశ్యం గమనించిన ఒక భక్తుడు వెంటనే ఆలయ సిబ్బందికి సమాచారం అందించగా, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రత్యేక అనుభవం కలిగిన నాగరాజు అనే సిబ్బంది సభ్యుడు చాకచక్యంగా పామును పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనతో భక్తులు తొలుత భయాందోళనకు గురైనా, చివరికి పామును అదుపులోకి తీసుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గుడి చుట్టుపక్కల వాతావరణం మామూలు స్థితికి చేరుకుంది. భక్తుల భద్రత కోసం గుడి పరిసరాలను సిబ్బంది పూర్తిగా తనిఖీ చేసి, ఎటువంటి ప్రమాదం లేదని భరోసా కల్పించారు.

## వరంగల్ కమిషనరేట్‌లో 856 కిలోల గంజాయి దగ్ధం

### 19 కేసుల్లో స్వాధీనం.. విలువ రూ.4.28 కోట్లకు పైగా





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న భారీ మోతాదులో గంజాయిని శుక్రవారం దగ్ధం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంమవారిపేటలో జరిగింది. మొత్తం 19 కేసుల్లో పట్టుబడిన 856.550 కిలోల గంజాయి విలువ సుమారు రూ.4,28,27,500/- గా అంచనా వేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసిన ఈ గంజాయిని హనుమకొండ జిల్లా అంమవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద ఇన్సినరేషన్ పద్ధతిలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. రవి, ఏసీపీ సీసీఆర్బీ పి. డేవిడ్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ప్రమాదకర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం, డ్రగ్ మాఫియాలను కట్టడి చేయడం కోసం పోలీసులు చేపడుతున్న చర్యల్లో భాగంగానే ఈ దహనం జరిగిందని అధికారులు స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును కాపాడే క్రమంలో డ్రగ్ రాకెట్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

తెలంగాణ భవన్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. బహుజన పోరుబిడ్డ, నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ అని అన్నారు. దున్నేవాడికి భూమి దక్కాలని, పండించే వాడికే పంట దక్కాలని పోరాడిన ఉద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అన్నారు.



# బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి**
**సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**
**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**


**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు,అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి రెవిన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాలను తనిఖీ చేసారు. నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత అధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సి.హెచ్ అవంతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం క్రిష్ణ కళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రౌడీ షీట్ ఓపెన్.!?

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి తాజా ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియా వేదికల్లో నేరాలు, సైబర్ మోసాలు, అబద్ధపు ప్రచారం, మోసపూరిత సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని పోలీస్ స్టేషన్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకంగా రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరిచి నేరస్థులపై నిఘా పెట్టాలని ఆదేశించారు. ఫేక్ అకౌంట్లు, ఫ్రాడ్ లింకులు, సైబర్ మోసాల ద్వారా ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నవారిని కఠినంగా ఎదుర్కొననున్నట్టు తెలిపారు. సోషల్ మీడియాలో నకిలీ లింకులు, మోసపూరిత ప్రకటనలు, ఫేక్ ఐడీలు వాడటం వల్ల తీవ్ర శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సైబర్ క్రైమ్ విభాగం స్పష్టం చేసింది.


GOVERNMENT OF TELANGANA
(POLICE DEPARTMENT)

Office of the,
Asst. Commissioner of Police,
Cyber Crime Police Station, Hyd.
Dated. 23-09-2025.

No. 405 /OW/ACP-CCPS/HYD/2025

**MEMO**

Sub:- Cyber Crime Police Station – Hyderabad City – Instructions to open Suspect/History Sheets on all the habitual and addicted offenders / accused persons who are involved in Social Media offences and financial Frauds and ensure close surveillance over their activates to curb their nefarious conduct – Regarding.

Ref:-
1. Rc.No. 335/R1-NS (1)/2025 Dated:- 05-09-2025 of O/o The Director General of Police, Telangana State, Hyderabad.
2. Provisions Laid Down in the Telangana State Police Manual and the Bharatiya Nyaya Sanhita (BNS)
3. Circular Memorandum ID No. 136/SC-IV/TGCSB/2024, Dated. 30.10.2024 of O/o The Director, TGSCB, Hyderabad issued to all the Commissioner of Police, Superintendents of Police
4. Lr.No. OW/Camp/CP-Hyd/2025, Datd. 03.04.2025 of O/o The Commissioner of Police, Hyderabad City along with legal opinion dated. 19.03.2025 of Sri E. Ramulu, Legal Advisor.
5. ID.No. 240/SC-IV/TGCSB/2025, Dated. 23.08.2025 of O/o The Director, TGCSB, Hyderabad.

&& && &&

With reference to the subject cited, it is to submit that, vide 1st reference cited received a memorandum from the Director General of Police, Telangana State, Hyderabad, directing to open Suspect/History Sheets for habitual and addicted offenders involved in Social Media offences and Financial Frauds.

In this regard, it is instructed to all Inspectors/SI's of Cyber Crime Police Station are instructed to identify such accused persons, open and maintain Suspect/History Sheets in CCPS records, and ensure close surveillance over their activities to curb their nefarious conduct and manage the activities of habitual or potentially repeat offenders effectively.

Therefore, under provisions of Order No. 600-1, Clause-B&C of T.S.P.M. Part-I and Volume –II and section 111 of the newly enacted Bharatiya Nyaya Sanhita (BNS) It is hereby ordered to open and maintain **Suspect/History Sheets,** of such offenders even if they are not yet convicted, fall under the category of "Suspects", one of the classifications of history sheeters and submit compliance reports to this office within the stipulated time.

Acknowledge the receipt of the memo.

Asst. Commissioner of Police,
Cyber Crime PS, Hyderabad City.

To,
All Inspectors/SI's,
Cyber Crime PS, Hyderabad City.

**Copy submitted W/Cs to**
1. The Addl. Commissioner of Police, Crimes, Hyderabad City, for favour of information.
2. The Dy. Commissioner of Police, Cyber Crime Unit, Hyderabad City, for favour of information.
3. The Inspector of Police CCRB, for favour of information.

## వ్యాక్సిన్ వేసుకోవడమే కష్టమైపోయింది

**నాలుగేళ్లుగా కరెంట్ లేని ఆయుష్ ఆరోగ్య మందిరం.. చిన్నారుల అవస్థలు!**

**హనుమకొండ జిల్లా (అంబాల) జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలంలో అంబాల గ్రామంలో ఉన్న ఆయుష్ ఆరోగ్య మందిరంలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ లేకపోవడం వల్ల వ్యాక్సిన్ వేయించుకునే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**చిన్నారుల అవస్థలు..**

తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేసుకోవడానికి ఉదయం నుంచి క్యూలో నిలబడి వేచి ఉండాల్సి వస్తోంది. విద్యుత్ లేకపోవడం వల్ల వ్యాక్సిన్ నిల్వ చేయలేక, సిబ్బంది సమీప పీహెచ్ సి నుండి ప్రతిరోజూ టీకాలు తెచ్చి పిల్లలకు ఇస్తున్నారు. దీనివల్ల గంటల తరబడి ఆలస్యమవుతుంది. వేడి, దాహం, అలసటతో చిన్నారులు ఏడుస్తూ అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు వ్యాక్సిన్ రాక ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు పిల్లలను తిరిగి తీసుకెళ్లి మళ్లీ రానీ పరిస్థితులు తలెత్తుతున్నాయి.

**తల్లిదండ్రుల వేదన..**

"మన పిల్లల ఆరోగ్యం కోసం గంటల తరబడి కష్టాలు పడుతున్నాం. కానీ అధికారులు ఎటువంటి స్పందన చూపడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఒక టీకా కోసం ఇంత అవస్థ పడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం" అని తల్లిదండ్రులు చెబుతున్నారు.

**ఆరోగ్య సిబ్బంది సమస్య..**

విద్యుత్ లేకపోవడంతో టీకా కోసం వచ్చిన ప్రజల ఒత్తిడిని తట్టుకోవడంలో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. టార్చ్‌లైట్‌ల కింద రికార్డులు నిర్వహించడం, ఫ్రీజ్ లేకపోవడం వల్ల వ్యాక్సిన్ నిల్వ సమస్యలు ఎప్పటికప్పుడు ఎదురవుతున్నాయి. వ్యాక్సిన్ వేసుకొన్న పిల్లలకు గాలి ఊసరదానికి విసన కర్రలతో గాలి విసరడం జరుగుతుంది.

**ప్రజల ఆవేదన.. అధికారుల నిర్లక్ష్యం..**

స్థానికులు, ప్రజా నాయకులు ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్, డిఎమ్ హెచ్ఓకి వినతులు అందజేసినా ఫలితం లేదు. "చిన్నారుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం నేరం కాదా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాలుగేళ్లుగా కరెంట్ లేని ఆరోగ్య మందిరం %–% చిన్నారుల కన్నీళ్లు, తల్లిదండ్రుల వేదన = అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం!




## హనుమకొండ యువతి తోట సోని గ్రూప్-1లో విజయం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌కు చెందిన తోట సోని ప్రతిష్టాత్మకమైన గ్రూప్–1 పరీక్షలో విజయం సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్గా ఎంపికయ్యారు. ఆమె తోట దామోదర్%–%జ్యోతి దంపతుల కుమార్తె. సోని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జే.ఎన్.యూ)లో పీజీ పూర్తి చేశారు. చదువుతో పాటు సివిల్స్, టీఎస్‌పీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే గ్రూప్–4లో ఎంపికై శాయంపేట ఎంపీజే స్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. అలాగే గ్రూప్–2లో కూడా సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం గ్రూప్–1లో ఎంపిక కావడంతో, త్వరలోనే ఆమె నియామక పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని శిల్పారామంలో స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. తన విజయంపై స్పందించిన సోని మాట్లాడుతూ %–% భవిష్యత్తులో యూపీఎస్సీ ద్వారా ఐఏఎస్ అవ్వడం నా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## హుజురాబాద్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకులు చిలుకమారి శ్రీనివాస్ మాట్లాడుతూ %–% చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి. నిజాం పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ఐలమ్మ ధైర్యం అనేక మందికి స్ఫూర్తినిచ్చింది అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 1895, సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మించారు. 14 ఏళ్ల వయసులో జనగామ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన నరసయ్యని వివాహం చేసుకున్నారు. వెనుకబడిన చాకలి కుటుంబానికి చెందిన ఆమె, జమీందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, పంట హక్కుల కోసం ధైర్యంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమాలకు తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరవనితగా చరిత్రలో నిలిచారు. ఆమె 1985 వరకు జీవించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల రజక సంఘం అధ్యక్షులు సుంకరి రాజమౌళి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, బా.రా.సా పార్టీ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, చంద్రగిరి కుమార్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకట్ గౌడ్, సందెల వెంకన్న, శ్రీకాంత్, ఇప్పలపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల సందర్శన

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**





వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన దుర్గామాతకు శుక్రవారం రోజున అత్యంత వైభవంగా లక్ష తులసి దళాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ విశేష పూజలో ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.వేయి స్తంభాల గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గమాతకు అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష తులసి దళాలను సమర్పించి అర్చన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు వరంగల్ భద్రకాళి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కే.యూ ప్రీ పి.హెచ్.డి పరీక్షల తేదీల మార్పు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రి - పి.ఎచ్.డీ. పరీక్షలు ముందుగా ప్రకటించిన అక్టోబర్ 16, 18 తేదీలకు బదులుగా, అక్టోబర్ 22 , 25 తేదీలకు మారుస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా. పోడేటి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు సవరించిన పరీక్షాల టైమ్‌టేబుల్‌ను వారు విడుదల చేశారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పరిపాలన అదనపు డీసీపీ రవి ముఖ్య అతిథి హాజరై చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏ.ఓ సంపత్, ఏసీపీ లు అంతయ్య, జాన్ నర్సింహులతో పాటు ఆర్. ఐలు ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## అరెస్టుకు భయపడేది లేదు: కెటిఆర్

హైదరాబాద్ : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంరగ్ కౌంటర్ ఇచ్చారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన అరెస్టు కోసం కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అరెస్టు చేసుకోండి... అరెస్టు భయం తనకు లేదని స్పష్టం చేశారు. . తన అరెస్టుతో సీఎం రేవంత్‌రెడ్డికి పైశాచిక ఆనందం తప్ప మరొకటి రాదని కేటీఆర్ మండిపడ్డారు. తాను ఏ తప్పు చేయలేదని... ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. తనతో రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్ చేశారు కేటీఆర్. ఏసీబీ కేసు తనపై ఉందని... రేవంత్‌రెడ్డిపైనా ఏసీబీ కేసుందని గుర్తుచేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# వరంగల్ అర్బన్ జిల్లాలో 67 మద్యం షాపుల కేటాయింపు

**వరంగల్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వ నూతన మద్యం పాలసీ 2025%-%2027 అమలులో భాగంగా వరంగల్ అర్బన్ జిల్లాలో మొత్తం 67 మద్యం షాపులు కేటాయించబడ్డాయి. వాటిలో 15 షాపులు గౌడుల వర్గానికి, 10 షాపులు ఎస్సీ వర్గానికి, 1 షాపు ఎస్టీ వర్గానికి ప్రత్యేక రిజర్వేషన్ కింద కేటాయించబడ్డాయి. మిగతా షాపులు సాధారణ కేటాయింపులో ఉంటాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం ప్రకటనలో తెలిపింది.

ధరఖాస్తుల స్వీకరణ 26 సెప్టెంబర్ 2025 నుండి 18 అక్టోబర్ 2025 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు (ప్రభుత్వ సెలవులు మినహా) జరుగుతుంది. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వరంగల్ అర్బన్ వద్ద ధరఖాస్తులు సమర్పించవచ్చు. అర్హులైన అభ్యర్థుల ఎంపిక 23 అక్టోబర్ 2025న లాటరీ విధానం ద్వారా జరుగనుంది. ఎంపికైన వారికి 1 నవంబర్ 2025 నుండి అనుమతులు మంజూరు చేయబడతాయి.

**ధరఖాస్తుదారుల కోసం ముఖ్యమైన షరతులు:**

ధరఖాస్తు ఫీజు: రూ. 3,00,000/- (డీడీ రూపంలో) జత చేయవలసిన పత్రాలు: (3) పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు ఆధార్ కార్డు ప్రతులు పాన్ కార్డు ప్రతులు రిజర్వేషన్ వర్గానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలి. ధరఖాస్తుదారుడి వయసు కనీసం 21 సంవత్సరాలు ఉండాలి. మరింత సమాచారం కోసం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వరంగల్ అర్బన్ ను సంప్రదించవచ్చు.

## ప్రభుత్వ సూచనలు పాటించాలి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**



మహబూబాబాద్ జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి పోలీస్ ప్రభుత్వ సూచనలు పాటించాలని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్ సూచించారు వాతావరణ శాఖ నివేదిక ప్రకారం జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు అవసరం అయితే తప్ప ఇల్ల నుంచి బయటకు వెళ్ళవద్దని తక్కువ ఎత్తులో ఉన్న ప్రదేశాలు వాగులు వంకలు చెరువుల దగ్గరకు వెళ్ళవద్దని హెచ్చరించారు అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే 100 కాల్ చేయాలని సూచించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన జూనియర్ లైన్‌మెన్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**




రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు మరోమారు లంచగొండిని పట్టుకున్నారు. గచ్చిబౌలి డివిజన్‌లో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ లైన్‌మెన్ శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ సరఫరా పనుల్లో సహాయం చేస్తానని చెప్పి రూ.30,000 లంచం డిమాండ్ చేశాడు. ఫిర్యాదుదారు ఇంట్లో 5 కేవీ నుంచి 11 కేవీ విద్యుత్ ప్రవాహం కొనసాగించడం, వైరింగ్ మార్చడం, మీటర్‌ను విప్పి మళ్లీ సీల్ చేయడం వంటి అధికారిక పనులకు సహకారం అందిస్తానని నమ్మబలికాడు. ఈ క్రమంలో ముందుగా ఒప్పుకున్న లంచం మొత్తంలో రూ.11,000 తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్ము సాక్ష్యాలతో స్వాధీనం చేసుకుని, శ్రీకాంత్ గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

## మహబూబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకెన్ ఐపీఎస్ పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్. కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్, ఎస్.బి, డి.సి.ఆర్. బి సీఐ సత్యనారాయణ, ఎస్.ఐ వెంకన్న జితేందర్, ఆర్.ఎస్.ఐ శేఖర్,డిపివో అధికారులు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కే.యూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి రాధిక నియామకం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ “యూత్ వెల్ఫేర్ ఆఫీసర్” గా బయో టెక్నాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ టి. రాధిక ను ఒక సంవత్సర కాలానికి నియమిస్తు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ రాధిక గతంలో వసతి గృహ సంయుక్త సంచాలకులు గా, పని చేసారు ప్రస్తుతం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గా ఉన్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాధిక ను అభినందించారు.

## కే.యూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ “యూత్ వెల్ఫేర్ ఆఫీసర్” కామర్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్ ను ఒక సంవత్సర కాలానికి నియమిస్తు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ నిరంజన్ గతం లో స్టూడెంట్స్ వెల్ఫేర్ సెంటర్ సంచాలకులు గా పని చేసారు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## కే.యూ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్‌గా ఆచార్య డాక్టర్.ఎం. ఇస్త్రారి నియామకం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ గా జువాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎం.ఇస్త్రారి ని ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ ఇస్త్రారి గతం లో జువాలజీ విభాగ అధిపతిగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, వసతి గృహ సంచాలకులుగా, టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా పని చేసారు, 52 జాతీయ 4 అంతర్జాతీయ సదస్సుల లో మొత్తం 130 పరిశోధన పత్రాలు సమర్పించారు, 10 పేటెంట్ లు కలిగి ఉన్నారు ఆయన పర్యవేక్షణలో 13 మంది పరిశోధకులు పి.హెచ్.డి పట్టాలు పొందారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## కే.యూ పరిశోధకుడు రాజకుమార్ రెడ్డి పర్వతగారికి డాక్టరేట్ పట్టా

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పరిశోధకుడు రాజకుమార్ రెడ్డి పర్వతగారి కి విశ్వవిద్యాలయ అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి. నాగరాజు డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్.రాజకుమార్ రెడ్డి పర్వతగారి”ఇన్వెస్టర్స్ పెర్సెప్షన్ టూవర్డ్స్ క్రిప్టో కరెన్సీ ఇన్ ఇండియా %-% ఎ స్టడీ అఫ్ సెలెక్ట్ ఇన్వెస్టర్స్ (ఇన్వెస్టర్స్ ’ పెరసెప్షన్ టవర్డ్స్ క్రప్టొకరెన్సీ ఇన్ ఇండియా ఏ స్టడీ అఫ్ సెలెక్ట్ ఇన్వెస్టర్స్)” అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య రాజేందర్ కట్ల పర్యవేక్షనలో పూర్తీ చేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజకుమార్ రెడ్డి పర్వతగారిని అభినందించారు.

## వరంగల్‌లో డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 11మంది పట్టుబాటు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రంకెన్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన 11మంది వ్యక్తులు పట్టుబడ్డారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో పట్టుబడిన వారిని గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరు పరిచారు. వీరిలో ముగ్గురికి జైలు శిక్షలు విధించగా, మిగతా 8 మందికి రూ.10,700 జరిమానా విధించారు. అదనంగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 5 మందికి రూ.3,500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు.

## స్టేషన్ బెయిల్ కోసం 40 వేల రూపాయలు డిమాండ్ : ఎస్ఐపై ఏసీబీ కేసు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (మణుగూరు) జై భీమ్ న్యూస్**



మణుగూరులో స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని బాధితుడిని రూ.40 వేల రూపాయలు డిమాండ్ చేసిన ఎస్ఐ రంజిత్‌పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే, డబ్బులు డిమాండ్ చేసిన విషయాన్ని బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. ప్రారంభ విచారణలో ఎస్ఐ రంజిత్ నిజంగానే రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు నిర్ధారణ కావడంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఏసీబీ అధికారులు ఈ ఘటనపై లోతుగా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా బాడీ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



గతంలో విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు ఒక చేయి కోల్పోయి హాస్పటల్లో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడిన అసవత్ బాలాజీ (బాలు) అండ్ మాన్ కి గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా బాడీ తరపున కంపెనీ నాయకుల ఆధ్వర్యంలో వారిని కలిసి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి అసోసియేషన్ తరపున శుక్రవారం కలిసి వారికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే వారికి బానోత్ కిషన్ 75 కిలోల బియ్యాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు హర్జి జాటోత్ అజ్మీర శ్రీరాం నాయక్, కంపెనీ నాయకులు భానోత్ రవి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భానోత్ రాజశేఖర్ జిల్లా నాయకులు వాంకుడు తిరుపతి ఎడిఈ మూడు సురేష్ భూక్య నాగు డివిజన్ నాయకులు బానోత్ కిషన్ అనిల్ కృష్ణమూర్తి అసోసియేషన్ సభ్యులు మరియు గిరిజన అన్మాండ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ఎన్పీడీసీఎల్ మరియు ఎస్పీడీసీఎల్ గిరిజన అసోసియేషన్ అధికారులు ఉద్యోగులు మరియు అన్మాండ్ కార్మికులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా వరంగల్ జిల్లా తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులపై జిల్లా ఎస్పీ డి.జానకి, ఐ.పీ.ఎస్ సమీక్ష





**జై భీమ్ న్యూస్ మహబూబ్ నగర్**

నిన్న అర్ధరాత్రి నుండి నిరంతర వర్షాలు కురుస్తుండటంతో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐ.పీ.ఎస్ స్వయంగా పరిస్థితులను పరిశీలించారు.మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త చెరువు పరివాహక ప్రాంతాలను సందర్శించి, నీటి వృద్ధిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. ఈ రాత్రి కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.తదనంతరం జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పీ ,రాబోయే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రెస్క్యూ, రీలీఫ్ చర్యల్లో పోలీస్ అధికారులు, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయం అత్యంత కీలకమని గుర్తుచేశారు.ఈ సందర్భనలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్ప బయటకు వెళ్లవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు.

## మారథాన్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

త్రినగరిలో క్రెడాయి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ రన్నర్ అసోసియేషన్ సౌజన్యంతో నవంబర్ 23 వ తేదీన జరిగే హాఫ్ మారథాన్ (21.100 కీ.మీ)లో ప్రజలు నగర వాసులు స్వచ్ఛతంగా పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు ఈ రోజు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాఫ్ మారథాన్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ వారసత్వ కట్టడాల పరిరక్షణతో పాటు యువతలో ఆరోగ్యంపై చైతన్యం పెంచే విధంగా మారథాన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. వరంగల్ ఒక హెరిటేజ్ సిటీ,ఇలాంటి మారథాన్ల ద్వారా ప్రపంచానికి మన సంపదను చూపించవచ్చని ఎమ్మెల్యే అన్నారు.ఎంతో చరిత్ర కలిగిన నగరంలో నిర్వహించే మారథాన్ లో పెద్ద సంఖ్యలో ఉత్సహావంతులు పాల్గొనాలని కోరారు.ఈ మారథాన్ లో 5 కిమీ,10 కిమీ,21.100 కి.మీ భాగాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, క్రెడాయి సంస్థ వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి,రజినీకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమరేందర్,సంయుక్త కార్యదర్శి వెంకట మల్లారెడ్డి ,క్రెడాయి రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పొద్దుటూరి రిక్షిత్ రెడ్డి,తెలంగాణ రన్నర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ జగన్ మోహన్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంబారి రవి, చరణ్, సరస్వతి,వరంగల్ రన్నర్స్ డాక్టర్ కొల్లా సుధాకర్ ,డాక్టర్ తులసి ,రన్నర్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట ప్రారంభోత్వం ఆదివారం

**భారీ వర్షాల కారణంగా వాయిదా పడిన నేటి కార్యక్రమం**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

నగరంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా నేడు జరగాల్సిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడింది. ఈ నెల 28 వ తేదీన ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొననున్న మహిళలు, ప్రజలు వర్షం వల్ల ఇబ్బందులు పడకూడదని నేటి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసిందని తెలిపారు. ఈనెల 28 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ కుంటను ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

**రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**

**అలహాబాద్,సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్) :**

సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిటిషన్ ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురుద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖలైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుసరించే అవకాశం లేదని ఆయన విర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జూలై 21 స్పెషల్ కోర్టు అంగీకరించింది. దీంతో స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరు వైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లే-టె-స్టుగా రాహుల్ పిటిషన్ ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

## స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

**హైదరాబాద్,సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకూ కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ-కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైల్వే, మున్సిపల్, కుడా, అభివృద్ధి పనులపై సమీక్ష



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో రైల్వే, మున్సిపల్, కుడా, తదితర అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, తదితరులు. జిల్లా అభివృద్ధి పనులకి సంబంధించిన ప్రతిపాదనలను అందజేసినట్లయితే వాటికోసం కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన రైల్వే , మున్సిపల్, కుడా పరిధిలో వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో కాజీపేట, హనుమకొండ పరిధిలో రైల్వే వంతెనలు, పైపులైన్లు, రోడ్లు, తాగునీటి సమస్యలు, ఎఫ్ సీ ఐ గోదాం, అంబేద్కర్ భవన్, హనుమకొండ చౌరస్తాలలో వరద నీరు నిలవడంతో తలెత్తుతున్న ఇబ్బందులు, భద్రకాళి దేవాలయం వద్ద పార్కింగ్ సమస్య, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.రైల్వే సంబంధిత అంశాలను, సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఇటీవల హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైల్వే ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో తాను పాల్గొని మాట్లాడినట్లు పేర్కొన్నారు. అక్కడి సమావేశంలో కాజీపేటలో బస్టాండ్ ఏర్పాటు అంశం కూడా ప్రస్తావించినట్లు తెలిపారు. రైల్వేకు సంబంధించి ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుందామన్నారు. అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే రైల్వే అధికారులతో సంప్రదింపులు జరిపి సమన్వయంతో పరిష్కరించే విధంగా జిల్లా అధికారులను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు వేయాలని తన వద్దకు ప్రజలు వస్తున్నారని ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలలో రోడ్లు వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరద నీరు నిలవకుండా తీసుకునే చర్యలపై ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. దిశ సమావేశంలోనూ వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే విధంగా జిల్లాకు సి.జి.హెచ్.ఎ.స్ వెల్నెస్ సెంటర్ మంజూరు అయ్యిందని పేర్కొన్నారు. సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ కోసం ప్రభుత్వ భవనం కావాల్సి ఉందని, త్వరగా బిల్డింగ్ ఇచ్చినట్లయితే ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా 22 సి.జి.హెచ్.ఎస్ వెల్నెస్ సెంటర్లను కేంద్రం మంజూరు చేసింది అని, అందులో ఒకటి వరంగల్ కు మంజూరు చేసిందన్నారు. రైల్వే, దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన ప్రసాద్ పథకం, యూనివర్సిటీలలో అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు అందించినట్లయితే వాటిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి. ఆర్. ఓ.వై.వి గణేష్, ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ.ఈ భీంరావు , కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు భావు సింగ్, రవీందర్ రెడ్డి, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇద్దరు కుమారులను హతమార్చిన తల్లి కేసముద్రం పోలీసులు అరెస్ట్



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ క్రైమ్ న్యూస్**

కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు చిన్నారులను హతమార్చిన తల్లిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష (25) తన భర్త ఉపేందర్ ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అనుమానంతో పాటు, తనను పట్టించుకోవడం లేదని బాధపడుతూ తీవ్ర నిర్ణయం తీసుకుంది. పిల్లలు తన దగ్గర లేక అత్తమామల వద్ద ఉంటారని ఆవేదనతో, తాను చనిపోతే వారు అనాథలవుతారనే భావనతో ముందుగానే వారిని హతమార్చింది. ఈ క్రమంలో, 2025 జనవరి 15న రెండేళ్ల చిన్న కుమారుడు నిహాల్‌ను నీటి సంపులో పడేసి చంపింది. అనంతరం సెప్టెంబర్ 24న ఐదేళ్ల పెద్ద కుమారుడు మనీష్ కుమార్ మెడకు నైలాన్ తాడు చుట్టి ఊపిరాడకుండా చేసి హతమార్చింది. మొదట అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసిన కేసముద్రం ఎస్ఐ జి. మురళీధర్ రాజ్ దర్యాప్తులో నిందితురాలు శిరీష నేరాన్ని ఒప్పుకుంది. అనంతరం ఆమెను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారని పి. సర్వయ్య ఇన్స్పెక్టర్ మహబూబాబాద్ రూరల్ తెలిపారు.

## పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

**నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్**
**హాజరుకానున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,సెప్టెంబర్26(జై భీమ్ న్యూస్):**

పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు- చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు- సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణనలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.




# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6–8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శు భ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి. అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM